TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 12, శనివారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 127 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

22ఏ అనేది పొరపాటు కాదు..

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్ రావు

- రేవంత్ రెడ్డి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారన్న హరీశ్
- మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- సామాన్యుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలన్న హరీశ్

తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు.

కొండా సురేఖకు బుజ్జగింపులు...

కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్

మాజీ మంత్రి కొండా సురేఖకు ఫోన్ చేసిన మీనాక్షి నటరాజన్వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచనఅసెంబ్లీ సమావేశాలకు సురేఖ గైర్హాజరు కావడంతో పార్టీలో చర్చఅధిష్టానం ఆదేశాలతోనే ఇన్‌ఛార్జ్ మాట్లాడినట్లు సమాచారంతదుపరి సమావేశాలకు సురేఖ హాజరవుతారా అన్న దానిపై ఆసక్తితెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, సురేఖతో ఆమె నేరుగా సంభాషించినట్లు తెలియడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.రాష్ట్ర రాజకీయాలు, పార్టీలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వ్యక్తిగత అంశాలు, అంతర్గత విభేదాలను పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాల్లో తిరిగి చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్.

మిగతా 2 లో

సాగునీరు, విద్యుత్

అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

: మాజీ మంత్రి పువ్వాడ అజయ్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు, విద్యుత్ కష్టాలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు అవసరమైన సాగునీరు, విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారుఎల్ నినో ప్రభావం ఉంటుందని ముందుగానే తెలిసిన ప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం వల్ల ప్రస్తుతం పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన కారణంగా పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, రైతులు భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులకు తక్షణమే అవసరమైన సాగునీరు, విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి అత్యవసర ప్రాతిపదికన సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు..

'తిరుక్కురళ్'ను బహుకరించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: బ్రిక్స్ సదస్సులో పాల్గొ నేందుకు భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ అరుదైన బహుమతి అందజేశారు. రష్యా రచయితలు, మేధావులను ప్రభావితం చేసిన ప్రాచీన తమిళ కావ్యం 'తిరుక్కురళ్' రష్యన్ అను వాద పుస్తకాన్ని ఆయనకు గిఫ్ట్‌గా ఇచ్చారు. (వీశీఎ శుక్రవారం భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. బ్రిక్స్ సదస్సుకు ముందు ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శన సమయంలో ప్రాచీన తమిళ కావ్యం 'తిరుక్కురళ్' రష్యన్ అనువాదాన్ని పుతిన్‌కు ప్రధాని మోదీ బహుకరించారు. రష్యా రచయితలను ప్రభావితం చేసిన ఆ గ్రంథం గురించి మోదీ వివరించారు. ఈ ప్రాచీన పుస్తకం ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.కాగా, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ ప్రచురించిన ఈ సంచికలో అసలైన తమిళ పద్యాలు, వాటి అనువాదం, నైరా మ్రిక్ట్యాన్ చేసిన రష్యన్ అనువాదం ఉన్నాయి. అయితే 17వ శతాబ్దం నాటికే భారతీయ తత్వశాస్త్రం, సాహిత్యం పట్ల రష్యన్లకు ఆసక్తి ఏర్పడింది. ఐరోపా భాషల్లోకి జరిగిన అనువాదాల ద్వారా రష్యన్ పండితులు, సాహిత్యవేత్తల దృష్టిని 'తిరుక్కురళ్' ఆకర్షించింది. రష్యాకు చెందిన అత్యంత ప్రసిద్ధ రచయితలలో ఒకరైన లియో టాల్‌స్టాయ్ 19వ శతాబ్దంలో ఒక అనువాదం ద్వారా 'తిరుక్కురళ్' గురించి తెలుసుకున్నారు. ధర్మం, కరుణ, అహింస వంటి అంశాలకు అందులో ఇచ్చిన ప్రాధాన్యత ఆయన తాత్విక రచనలపై ప్రభావం చూపిందని చరిత్రకారులు పేర్కొన్నారు.

బ్రిక్స్ సదస్సు కోసం ఢిల్లీ చేరుకున్న పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ (ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీ చేరు కున్నారు. ఆయన బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొ నున్నారు. ఇవాళ ప్రధాని మోదీతో జరిగే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం అంశాల్లో చర్చలు జరగనున్నాయి. ఉన్నత స్థాయి బృందంతో పుతిన్ ఇండియాకు చేరు కున్నారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన తర్వాత.. బ్రిక్స్ సమావేశాల్లో పుతిన్ పాల్గొనడం ఇదే తొలి సారి. ఢిల్లీ విమానాశ్రయంలో పుతిన్ కు ఘనస్వాగతం లభించింది. స్థితి స్థాపకత, ఆవిష్కరణ, సహకారం మరియు సుస్థిరత కోసం నిర్మాణం అనే థీమ్‌తో బ్రిక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నారు.



ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర..

మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు: రేవంత్ రెడ్డి

శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడశాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహిర్మెర్ఘ ప్రసంగం చేశారు.దూషించారని, నిరసన తెలిపిన శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు.సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

మిగతా 2 లో

ఏపీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

రెండు డీఏలు విడుదల



- సెప్టెంబరు జీతంతో పెంచిన డీఏ
- 2025 జనవరి నుంచి 1.82 శాతం
- 2024 జులై నుంచి 2.73 శాతం డీఏ
- 2028లో 1.82 శాతం డీఏ బకాయిలు
- పింఛనుదారులకూ ఇదే షెడ్యూల్‌లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రెండు డీఏలను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏలను సెప్టెంబరు నెల జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశించింది.2025 జనవరి 1 నుంచి 1.82 శాతం డీఏ అమల్లోకి రానుంది. దీనికి సంబంధించిన 20 నెలల బకాయిలను 2028లో నాలుగు విడతల్లో చెల్లించనున్నారు. జనవరి, మార్చి, మే, జులై నెలల్లో బకాయిలు జమ చేయనున్నారు.అలాగే 2024 జులై 1 నుంచి 2.73 శాతం డీఏ చెల్లించనున్నారు. దీనికి సంబంధించిన 26 నెలల బకాయిలను 2027లో నాలుగు విడతల్లో అందించనున్నారు. ఏప్రిల్, జూన్, ఆగస్టు, అక్టోబరు నెలల్లో బకాయిలు చెల్లించనున్నారు.పింఛనుదారులకు కూడా ఇదే విధానంలో డీఏ బకాయిలను చెల్లించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఉద్యోగులు, పింఛనుదారులకు సెప్టెంబరు జీతంతోనే పెరిగిన డీఏ ప్రయోజనం అందనుంది.

వీరప్పన్ అటవీ శాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో.

. రేవంత్ సీఎం అయితే అలాగే ఉంది.. కేటీఆర్ సెటైర్లు

ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర..

మొదటిపేజీ తరువాయి

అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు.సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరఫున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు.

మొదటిపేజీ తరువాయి

కొండా సురేఖకు బుజ్జగింపులు...

కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్

కొండా సురేఖకు సూచించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. కేబినెట్ నుంచి తప్పించిన తర్వాత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు సురేఖ గైర్హాజరు కావడం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో, పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకే ఇన్‌ఛార్జ్ నేరుగా సురేఖతో మాట్లాడినట్లు సమాచారం. ఈ ఫోన్ కాల్ అనంతరం సురేఖ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

-ప్రాథమిక పాఠశాల కు ఐ టి సి వారి సహకారం...

(తెలంగాణ మంజీరా) 11, పినపాక ప్రతినిధి.

అశ్వాపురం మండలం: ఈరోజు నెల్లిపాక గ్రామపంచాయతీ మండల ప్రాథమిక పాఠశాలకు ఐటిసి వారి సహకారంతో విద్యార్థులకు బెంచ్ లు గ్రామపంచాయతీ సర్పంచ్ ముంద్రు వెంకట రామ కృష్ణ చేతుల మీదుగా అందించడమైనది. గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరియు గ్రామ అభివృద్ధికి ఐటిసి వారు సహకరించినందున గ్రామ పెద్దలు మరియుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఐటిసి డీజీఎం శ్రీ డి చెంగల్ రావు ని మరియు మేనేజర్ బి విశ్వనాథం ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు అమరపురి శివానంద, ఊా. వీ. జ. సభ్యులు కర్రీ భువనసంతోష్, మాజీ సర్పంచ్ గొర్రె ముచ్చు వెంకటరమణ, గ్రామపంచాయతీ సెక్రటరీ నందగిరి వెంకటేశ్వర్లు, మరియు చంచల్పు బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం లో అడుగుపెడితే గుద్దలూడదీసి కొడతాం:

తాతా మధుకు బోడేపూడి రాజా తీవ్ర హెచ్చరిక

ఖమ్మం రావాలంటే భయపడాల్సిందే! బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పై కాంగ్రెస్ యువ నేత రాజా ఆగ్రహం

ఖమ్మం బ్యూరో తెలంగాణ మంజీరా సెప్టెంబరు 11

ఇటీవల అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను, అలాగే మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద జరిగిన 'శుద్ధి' తంతును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బోడెపూడి రాజా తీవ్రస్థాయిలో ఖండించారు. చట్టసభల గౌరవాన్ని మంటగలుపుతూ, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తాత మధు చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ నాయకుల అహంభావానికి, వారి నియంతృత్వ ఆలోచనా ధోరణికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఇక కేసీఆర్ ఫామ్ హౌస్ దగ్గర జరిగిన 'శుద్ధి' వ్యవహారం యావత్ తెలంగాణ సమాజాన్ని నివ్వెరపరిచిందని, ఇది ఆధునిక కాలంలో ఏవగింపు కలిగించే ఫ్యూడల్ సంస్కృతికి, దొరల అహంకారానికి ప్రతీక అని రాజా ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికార మదంతో రాష్ట్రాన్ని ఏలిన బీఆర్ఎస్ నాయకులకు, అధికారం కోల్పోయినా ఇంకా ఆ మత్తు దిగలేదని, ఇలాంటి రాజరికపు చేష్టలతో వారు నేటికీ ప్రజలను అవమానిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య తెలంగాణలో ఇలాంటి దొరల గడీల సంస్కృతిని, దళిత, బడుగు, బలహీన వర్గాలను కించపరిచే పాతకాలపు విధానాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తమ అహంకారాన్ని పక్కనపెట్టి,రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని, లేనిపక్షంలో తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్ యువశ్రేణులు కలిసి వారి ఫ్యూడల్ భావజాలానికి శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టడం ఖాయమని బోడెపూడి రాజా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

మొదటిపేజీ తరువాయి

వీరప్పన్ అటవీ శాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో.

'వీరప్పన్ అటవీ శాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో.. భూ దందాలు చేసే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినందుకు అలాగే ఉంది' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ఆర్టీఐని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేసి బతికేవాడని ఆరోపించారు.రాజకీయ వార్తలు చదవండితెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. 'బ్లాక్‌మెయిలర్ ఇప్పుడు ఏకంగా సీఎం అయ్యాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నేరపూరిత మనస్తత్వంతో ఒక ముఠాను ఏర్పాటు చేశారని, ఆ ముఠా కనుసన్నల్లోనే 22ఏ దందా నడుస్తోందని ఆరోపించారు. ప్రతి స్కీం వెనుక ఒక స్కాం ఉంటుందని కేటీఆర్ ఆరోపించారు. గుడి, బడి, ఆస్పత్రి, స్మశానం నిర్మించాలంటే ప్రభుత్వం దగ్గర గజం భూమి లేదని, కానీ హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములపై రేవంత్‌రెడ్డి కన్ను పడిందని అన్నారు.అస్మదీయుల కోసం హిల్ట్ పాలసీని తీసుకొచ్చారని, పది వేల ఎకరాల భూములను కాజేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. అడ్డికి పావుశేరు లెక్కన భూములను విక్రయిస్తున్నారని మండిపడ్డారు. మూసీ పేరుతో వేల ఎకరాలు మింగే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఫార్మాసిటీని రద్దు చేసి ఫ్యూచర్ సిటీ పేరుతో భూదందా చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రూ.200 కోట్ల విలువైన భూమిని రూ.7 కోట్లకే కట్టబెట్టారని అన్నారు.స్థానిక వార్తలుకేసీఆర్ పాలనలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ కంపెనీ వచ్చిందని, దీంతో అక్కడి భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. ఆ భూములపై రేవంత్‌రెడ్డి కన్ను పడిందని, వంద ఎకరాల్లోనే రూ.వెయ్యి కోట్ల మాయాజాలానికి సిద్ధపడ్డారని ఆరోపించారు.భూములు అమ్మబోమని చెప్పినందుకు నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. ధరణిలో వేలిముద్ర లేకుండా ఇంచు భూమి కూడా అటూ ఇటూ కాదని.. కానీ భూభారతిలో భూముల గోల్‌మాల్ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు.భూములను కాపాడాల్సిన కాపలాదారులే కబ్జాదారులుగా మారారని విమర్శించారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని భూదోపిడీ జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుందని కేటీఆర్ అన్నారు. మరో రెండేళ్లలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

సమృద్ధిగా సాగుజలలు ఉన్నా.. రైతులకు నీళ్లు అందించని అసమర్థ ప్రభుత్వం

నాగర్ కర్నూల్ తెలంగాణ మంజీరా

శ్రీశైలం జలాశయంలో సమృద్ధిగా నీటి నిల్వలు ఉన్నప్పటికీ ఎంజీకేఎస్ఐ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్రెడ్డి ప్రభుత్వమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి విమర్శించారు.. శుక్రవారం రేవల్లి మండల పరిధిలోని గౌరీదేవిపల్లిలో ఉన్న ఎంజీకేఎల్ఎ -3 పంప్హౌస్ను మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్రెడ్డి, బీరం హర్షవర్ధన్రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిరంజన్రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా నీటిని తరలించుకుపోతున్నా తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. కేఎస్ఐ పంపులను 24 గంటలు నడిపి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తుందని తెలిసినా శ్రీశైలంలో 180 టీఎంసీలకు పైగా నీరు ఉన్న సమయంలోనూ మొదటి రోజు నుంచే నీళ్లు లేవని ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ రోజుకు 10 నుంచి 12 టీఎంసీల నీటిని తరలించుకుపోతున్నా రేవంత్రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ 200 రోజుల పాటు పంపులు నడిపినా 40 టీఎంసీల నీటిని మాత్రమే తీసుకోగలదని తెలిపారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పంపులను ఐదింటిని కలిపినా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులోని ఒక్క మోటారుతో సమానమని, అలాంటి భారీ సామర్థ్యం కలిగిన మోటార్లు పది ఉన్నాయని నిరంజన్రెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఒక్కసారి కూడా పంపులకు ఇబ్బంది రాలేదని, కల్వకుర్తి పంపులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక డెడికేటెడ్ లైన్ ఉందన్నారు.పాలమూరు జిల్లా బిడ్డ అంటావ్.. సిగ్గుపడాలిసీఎం సొంత జిల్లా, పరిసర ప్రాంతాల్లోనే కేఎస్ఐ నీళ్లు అందడం లేదని నిరంజన్రెడ్డి విమర్శించారు. పాలమూరు జిల్లా బిడ్డనని చెప్పుకునే సీఎం రైతులకు నీరు అందించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. 33 నెలలుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పెండింగ్లో పెట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూ వినాయక ఉత్సవ సమితి ద్వారా మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణి అభినందనీయం.

శంషాబాద్ ఏసీపి శ్రీకాంత్ గౌడ్.

శంషాబాద్. సెప్టెంబర్ 11. ,తెలంగాణ మంజీరా.

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడు ఏర్పాటు చేయాలి శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ సూచించారు. థియేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీకి చెందిన హిందూ వినాయక ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దేవి రెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ఏసిపి శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఆదివారం ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మట్టి వినాయకులతో పాటు టెంకాయ, పళ్ళను ఉచితంగా అందజేస్తున్న హిందూ గణేష్ ఉత్సవ సమితి వారిని అభినందించారు. చెరువులు ఇతర జల వనరులు కలుషితం కాకుండా ఉండటం కోసం ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లల్లో బస్తీలలో ఏర్పాటుచేసే మండపాలలో మట్టి వినాయకులను వినియోగించాలని చూపించారు. మట్టి వినాయకులను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో భజనలు చేసి భగవంతుడి కృపకు పాత్రులు కావాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఇతర వినాయక విగ్రహాలను ప్రతిష్టించి వాటిని చెరువులలో నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితం కావడంతో పాటు భూగర్భ జలాలకు ముక్కు వాటిల్లుతుందని శ్రీకాంత్ గౌడ్ వివరించారు. దేవి రెడ్డి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వివేకానంద కాలనీ, చారి నగర్, శాతం రాయి రాజీవ్ గృహకల్ప, ఓల్డ్ శంషాబాద్ ప్రాంతంలో 16 వందల మట్టి విగ్రహాలను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజలు విధిగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేయాలని ఆయన కోరారు.

ఎస్ ఐ ఆర్ ఓట్ల సవరణ పై అవగాహన

అచ్చంపేట తాసిల్దార్ సైదులు

నాగర్ కర్నూల్ తెలంగాణ మంజీరా

నియోజకవర్గంలోని మన్నెవారిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ ఓట్ల సవరణ కార్యక్రమానికి అచ్చంపేట తాసిల్దార్ సైదులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది. మన్నెవారిపల్లి గ్రామ సర్పంచ్. సభావత్. సునీత బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

నాగర్ కర్నూల్ తెలంగాణ మంజీరా

నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ,విలువలతో కూడిన విద్యతో జీవితంలో ఎన్నో విజయాలు సాధించవచ్చు: తహసిల్దార్ శ్రీనివాసులు,విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవర్చుకోవాలి: తహసిల్దార్ తల్లిదండ్రులను గౌరవించడం, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండటం విద్యార్థుల బాధ్యత: శ్రీనివాసులు.ఇంటర్మీడియట్‌లో ఎంచుకున్న సబ్జెక్టుల ద్వారా ఉన్నతమైన అవకాశాలు పొందవచ్చువిద్యార్థులు సత్ప్రవర్తనతో ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ లేదు తహసిల్దార్ శ్రీనివాసులు,2024-25లో ప్రారంభమైన పెద్దకొత్తపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం 254 మంది విద్యార్థులు.కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులకు అభినందనలు: జిల్లా ఇంటర్ విద్యనోడల్ అధికారి వెంకటరమణ.కళాశాల మనుగడ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం మంజూరు చేశాం: జి. వెంకటరమణ.విద్యార్థులు కళాశాల అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలి: నోడల్ అధికారి.విద్యార్థులకు క్రమశిక్షణతో విద్య అందించడం అందరి బాధ్యత: మండల విద్యాధికారి పోల ఉమాదేవి.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమం.విద్యార్థుల ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా సాగిన స్వాగతోత్సవం.తన గణామృతంతో అలరించిన రిటైర్డ్ టీచర్ అల్వాల వెంకట నరసింహారెడ్డి,అతిథులకు ఘన సన్మానం.. కళాశాల సిబ్బందికి విద్యార్థుల అభినందనలు.ఫ్రెషర్స్ పార్టీకి భోజన ఏర్పాట్ల కోసం ఆర్థిక సహాయం చేసిన స్థానిక సర్పంచ్ బెట్టర్ రేణుక నాగరాజు,ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో అట్టహాసంగా కార్యక్రమంలి

బీసీల ధర్మ పోరాట దీక్షల సందర్భంగా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించిన

జాతీయ బి.సి సంక్షేమ సంఘం నాయకులు

ఖమ్మం బ్యూరో తెలంగాణ మంజీరా సెప్టెంబర్ 11

దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 1-5- 2025 న నిర్ణయం తీసుకొని ప్రకటించింది.కానీ ఇప్పుడు కులగణన శాస్త్రీయమైన పద్ధతిలో చేయకుండా, ఓబీసీ కుటుంబాలను లెక్కించకుండా, బీసీ కాలం లేకుండా, ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ లేకుండా బిసీలకు అన్యాయం చేస్తుంది, రెండవసారి అప్పుడే జాతీయ జన గణన ఆగస్టు 17వ తేదీ నుండి ప్రారంభం మొదలుపెట్టిందిబీసీలను మోసం చేసే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని, నయవంచను వ్యతిరేకిస్తూ ఈనెల 11 వ తేదీన (శుక్రవారం) రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, కేంద్రాల్లోబీసీల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కేవీ కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్, గౌరవ అధ్యక్షులు బచ్చల పద్మాచారి, రాష్ట్ర కార్యదర్శి మోత్కూరి వెంకటేశ్వర చారి జిల్లా ఉపాధ్యక్షులు పార్థసారథి పుల్లూరు వెంకన్న బాబు,నాగరాజు యాదవ్ గుడిగంటి వీరన్న రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

భారీ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు!

ఖమ్మం బ్యూరో తెలంగాణ మంజీరా సెప్టెంబరు 11

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని మాజీ కార్పొ రేటర్లు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ మండలాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి నందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందరి ఐక్యత, అంకితభావం, పోరాట స్ఫూర్తే కాంగ్రెస్ పార్టీ బలం.నాగండ్ల దీపక్ చౌదరి ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షులు

వైఫల్యం నుంచి ఆవిష్కరణ వైపు...ఫెయిలాథాన్ 4వ ఎడిషన్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

విష్ణు వెంచర్ ల్యాబ్స్ ఫౌండేషన్, బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన బేసిక్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్ విభాగం సహకారంతో ఫెయిలాథాన్ 4వ ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ 24 గంటల ఆలోచనా వేదిక "రండి, విఫలమవుదాం నేర్చుకుందాం!" అనే స్ఫూర్తిదాయకమైన నినాదంతో సాగింది. వైఫల్యాన్ని నేర్చుకోవడం, సృజనాత్మకత ఆవిష్కరణలో ఒక ముఖ్యమైన భాగంగా స్వీకరించేందుకు ఈ కార్యక్రమం విద్యార్థులను ప్రోత్సహించింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు తరగతి గదిని దాటి, ఆవిష్కరణ ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని కల్పించింది. పాల్గొన్న విద్యార్థులు తమ చుట్టూ ఉన్న వాస్తవ సమస్యలను గమనించి, ముఖ్యమైన సమస్యలను గుర్తించి, వాటి వల్ల ప్రభావితమయ్యే వ్యక్తుల అవసరాలను అర్థం చేసుకున్నారు. అనంతరం వివిధ సృజనాత్మక ఆలోచనలను అన్వేషిస్తూ, చర్చలు, పరస్పర సహకారం ద్వారా తమ ఆలోచనలను మెరుగుపరుచుకున్నారు. కార్యక్రమం కొనసాగుతున్న కొద్దీ విద్యార్థులు తమ ఆలోచనలను ఆచరణాత్మకమైన, క్రమబద్ధమైన పరిష్కారాలుగా మార్చారు. పరిమిత సమయంలో పనిచేస్తూ తమ ఆలోచనలను పరిశీలించి, వాటిని నిరంతరం మెరుగుపరుచుకున్నారు. ఈ అనుభవం సృజనాత్మకంగా ఆలోచించడంతో పాటు, తమ పరిష్కారాల సాధ్యా సాధ్యాలు, ఉపయోగకరత, ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించింది. చివరి దశలో విద్యార్థులు న్యాయనిర్ణేతల ముందు తమ ఆలోచనలను ప్రదర్శించి, వాటిని వివరించే అవకాశాన్ని పొందారు. తమ ప్రదర్శనల ద్వారా వారు కేవలం ప్రతిపాదించిన పరిష్కారాలను మాత్రమే కాకుండా, ప్రయోగం, అభ్యాసం, నిరంతర అభివృద్ధితో కూడిన తమ ప్రయాణాన్ని కూడా ప్రదర్శించారు. పోటీకి మించి, ఫెయిలాథాన్ విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యం, సృజనాత్మకత, బృందపని, సమాచార మార్పిడి, నాయకత్వ లక్షణాలు వ్యాపార ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేసింది. 24 గంటల వ్యవధి విద్యార్థులకు ఒత్తిడిలో కలిసి పనిచేయడం, సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, వైఫల్యాల నుంచి నేర్చుకోవడం మరియు తమ ఆలోచనలను నిరంతరం మెరుగుపరచడం వంటి నైపుణ్యాలను అందించింది. వైఫల్యం విజయానికి వ్యతిరేకం కాదని విజయాన్ని చేరుకునే ప్రయాణంలో అది ఒక ముఖ్యమైన భాగమనే ఫెయిలాథాన్ ప్రధాన స్ఫూర్తిని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. విద్యార్థులు ప్రయోగాలు చేయడానికి, విఫలమడానికి, నేర్చుకోవడానికి, మళ్లీ ప్రయత్నించడానికి స్వేచ్ఛను కల్పించడం ద్వారా ఈ కార్యక్రమం యువ విద్యార్థుల్లో పట్టుదల, ఆత్మవిశ్వాసం మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించింది. విఫలమవుదాం. నేర్చుకుందాం. మెరుగుపరుచుకుందాం. ఆవిష్కరిద్దాం. ఫెయిలాథాన్ 4వ ఎడిషన్ వైఫల్యాన్ని ఒక విలువైన అభ్యాస అనుభవంగా మార్చడంలో విజయవంతమైంది. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో సాహసంగా ప్రయత్నించే ధైర్యాన్ని, భిన్నంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, తమ ఆలోచనలను కొత్త అవకాశాలుగా మార్చుకునే ఆత్మవిశ్వాసాన్ని ఈ కార్యక్రమం అందించింది.

కరెంటు కోతలకు నిరసనగా రైతులు ధర్నా..!

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

కౌడిపల్లి /నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్. :

కరెంటు కోతలు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట చౌరస్తాలో రైతులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామాగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చౌరస్తాకు చేరుకుని విద్యుత్ సమస్యపై నిరసన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ సీజన్‌లో సక్రమంగా విద్యుత్ అందకపోవడంతో పంటలకు నీరు అందించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు సారా రామ గౌడ్ మాట్లాడుతూ వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, దీంతో వ్యవసాయ బోర్లపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అనధికారిక విద్యుత్ కోతలను నిలిపివేయాలని కోరారు. రైతుల ఇబ్బందులను అధికారులు పట్టించుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ గౌడ్‌తో పాటు రైతులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, యువజన నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని వెంకట్రావుపేట్ సర్పంచ్ కుతుబుద్దిన్, బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లాలోని బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం అందించేందుకు ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథకం కింద ఉచిత కుట్టు మిషన్ల పంపిణీకి అర్హులైన మహిళలు సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మహిళలు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 15 చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు 18 నిండి 55 సంవత్సరాల లోపు ఉండాలని, నిరుద్యోగ మహిళలు, నిరుపేదలు, నిరాధారణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులు, అనాధ మహిళలకు, టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. నివాసం, కులం, ఆదాయం, ఆధార్, విద్యార్హత, టైలరింగ్ శిక్షణకు సంబంధించిన ధ్రువపత్రాలు, తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత తప్పనిసరి అని, ఎక్కువ దరఖాస్తులు వస్తే కనీస విద్యార్హత ఐదవ తరగతి పాసైన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణులకు 1.50 లక్షలు, పట్టణ వాసులకు రెండు లక్షల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీసీ స్వయం ఉపాధి పథకం కింద ఆర్థిక లబ్ధి పొందిన వారు అర్హులు కాదని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు దరఖాస్తులను సంబంధిత వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని కుల, ఆదాయ, నివాస, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, విద్యార్హతలు, టైలరింగ్ శిక్షణ, అనుభవం తదితర ధ్రువీకరణ పత్రాలతో గ్రామీణులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, పట్టణ ప్రాంతవాసులు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ఈ నెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

నిబంధనలు పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలి

సీనియర్ డీఏజీ ఎం. నరేష్ కుమార్

జిల్లా ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీ..!

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ జిల్లా ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈనెల 7 నుండి కొనసాగుతున్న వార్షిక ఆడిట్‌లో భాగంగా చివరి రోజున ఆయన కార్యాలయాన్ని సందర్శించి, వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌తో పాటు జిల్లాలో పనిచేస్తున్న ఏటీఓలు, ఎస్‌టీఓలతో ఆయన సమావేశమై ఖజానా నిర్వహణ, ఆడిట్ అంశాలు, కార్యాలయ విధులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఆడిట్ అభ్యంతరాలు ప్రస్తుత ఆడిట్ అభ్యంతరాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలు జిల్లా ఖజానా కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, విధుల అమలు, ఆడిట్ ప్రక్రియకు సంబంధించి చేపడుతున్న చర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఏ టి ఓ లు, ఎస్‌టీఓలు సంపత్ స్వరూప్, రాజారెడ్డి, శారద, ఏటీఓలు, జిల్లా ఖజానా కార్యాలయంలోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ.19 లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులకు శంకుస్థాపన

పటాన్‌చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.19 లక్షలతో మంజూరైన స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నర బిక్షపతి, శ్రీధర్, కుమార్, రాజిరెడ్డి, శాంతినగర్ శ్రీనగర్ అధ్యక్షులు అంజిరెడ్డి, ఏ. వెంకట్ రెడ్డి, టైలర్ విజయ్, రవీంద్ర చారి, కార్ రాజు, డిఇ. కృష్ణవేణి, ఇఇ సురేష్ కుమార్, ఎఇ. లావణ్య, కాంట్రాక్టర్ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'గ్రీన్ గణేశా' కార్యక్రమం

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కళాశాలలో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీ 'గ్రీన్ గణేశా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. రమేష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొని మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ కె. వనిత, డాక్టర్ ఎస్.వి.వి.ఎన్.ఎస్.ఎమ్. లక్ష్మి, డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ సి. సౌజన్య, డాక్టర్ రాజశేఖర్లతో పాటు అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా డాక్టర్ దినేష్ మోహన్, జి. సూర్యం, రమ్య, డాక్టర్ దివ్య, వెంకటేష్, రజిత, లక్ష్మి, సత్య, స్వాతి, శ్వేతడ వై.కొండల్ రెడ్డి వ్యవహరించగా, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయన విగ్రహాలను పక్కనబెట్టి, ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు.

గణపతి ఉత్సవాలకు పోలీసుల నిబంధనలు పాటించాలి

రూరల్ సీఐ ఎండి. నయిమోద్దీన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

వినాయక పండుగ సందర్భంగా ఉత్సవాలలో భాగంగా చవితి పండగను, గణపతి ఉత్సవాలకు పోలీసుల నిబంధనలు తప్పని సరిగా పాటించాలని రూరల్ సిఐ. నయి మోద్దీన్ అన్నారు. సంగారెడ్డి, కంది మండ లలా లోని గ్రామాల ప్రజలు గణపతి ఉత్స వాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహిం చాలని మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంత రాయం కలగకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేని డీజేలు, అధిక శబ్దం, రాత్రి వేళల్లో లౌడ్‌స్పీకర్ల వినియోగం చేయరాదని హెచ్చరించారు. ఊరేగింపు, నిమజ్జనం పోలీసుల సూచించిన మార్గం, సమయాల్లోనే నిర్వహించాలని, విద్యుత్, అగ్నిప్రమాద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ. మధుసూదన్ రెడ్డి సూచించారు.

మట్టి విగ్రహాన్ని పూజిదాం..!

పర్యావరణ పరిరక్షణ కాపాడుకుందాం..

బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మట్టి వినాయక విగ్రహాన్ని పూజిద్దామని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి సౌజన్యంతో వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి సౌజన్యంతో శుక్రవారం విష్ణువర్ధన్ రెడ్డి మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అందరూ మట్టి విగ్రహాలని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, న్యాయవాద పరిషత్ విభాగం విఠల్ రెడ్డి, మహేష్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది

మానవ హక్కుల సంఘాని వివరాలు వెల్లడి

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆవేదన

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఇటీవల శాసనసభకు సమావేశానికి వెలుతుండగా పోలీసులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితర బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు విచక్షణారహితంగా ప్రవర్తించారని ఒక ఎమ్మెల్యే హోదాలో ఉంటూ పోలీసులు అడ్డుకోవడం ఇదేంటని ప్రశ్నించినందుకు పోలీసులు ఒక మహిళ శాసనసభ్యురాలుపై చీర లాగడం ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించినందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వైఖరికి ఢిల్లీలోని జాతీయ మహిళా కమిషనర్, జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి కలిసి రాష్ట్ర అసెంబ్లీ వద్ద సంఘటనలు వివరించారు. ఎమ్మెల్యే హోదాకు అవమానం జరిగింది మరి మామూలు మహిళలకు ఎలాంటి భద్రత కలిగిస్తుందో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తెలియచేయడం జరిగింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాలేవని ప్రజలకు తెలియజేయడంతో రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, బిఆర్ఎస్ఎమ్మెల్యే పై కక్ష సాధింపు చర్యలు సరైన పద్ధతి కాదని ప్రజలకు జవాబు చెప్పాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు వెల్దుర్తి నుండి మెదక్ వరకు పాదయాత్ర ఎప్పుడైతే కొనసాగించిందో అప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని బిఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కోవా లక్ష్మి, సత్యవతి రాథోడ్, జగదీశ్ రెడ్డి, పళ్ళ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అరాచకానికి ప్రజలే బుద్ధి చెబుతారు

దళితులను అవమానిస్తే భారీ మూల్యం తప్పదు

డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాంనగర్‌లోని జగ్గారెడ్డి నివాసం నుంచి పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నిర్మలా జగ్గారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అరాచకం, గూండాయిజానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు ఎక్కడా జరగలేదని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు తమకు తామే నెట్టుకుని, పోలీసులపై దాడి చేసి, తిరిగి తామే బాధితులమన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. దళిత వర్గాన్ని అవమానించేలా బిఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు, చర్యలను రాష్ట్ర ప్రజలంతా గమనించారని పేర్కొన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం బిఆర్ఎస్ పార్టీ కుసంస్కారానికి, అనాగరిక చర్యలకు నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరును జీర్ణించుకోలేకే బిఆర్ఎస్ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దళితులను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని, ఇందుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్మెన్ కూన వనితా సంతోష్,సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, నాయకులు జార్జ్ ,కిరణ్ గౌడ్, సంతోష్ , శ్రీకాంత్ , రామ్ చందర్ నాయక్ , శ్రీకాంత్ రెడ్డి, సందీప్ రెడ్డి,భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షునిగా ప్రసన్న కుమార్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి పట్టణ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షునిగా ప్రసన్న కుమార్ నియమితులయ్యారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించినందుకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు శ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కృష్ణా, బ్లాక్ కాంగ్రెస్ జార్జ్, టౌన్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణను కాపాడుకుదాం..!

మట్టి వినాయక విగ్రహాల తయారీ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల ఈకో క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి పూజించడం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల సహజమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉపయోగించడం పర్యావరణహితమైన విధానమని తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈకో క్లబ్ కన్వీనర్ డా. బి. సోఫియా రాణి, వైస్ ప్రిన్సిపాల్ డా. సుచిత్రా సింగ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల తయారీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. మట్టి వినాయకుడు పర్యావరణానికి మేలు, మన ఆరోగ్యానికి మేలు అనే సందేశాన్ని విద్యార్థులు సమాజానికి అందించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్య నివారణ, ప్లాస్టిక్, రసాయన రహిత పండుగల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఘనంగా 'గ్రీన్ గణేశా' కార్యక్రమం

కాకతీయ పాఠశాలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

జై బోలో గణేష వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కాకతీయ పాఠశాలలో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీ 'గ్రీన్ గణేశా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మల్లేశం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, విద్యార్థినీలకు గ్రీన్ గణేశ, మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయన విగ్రహాలను పక్కనబెట్టి, ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు, సిబ్బంది, విద్యార్థులకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.